క్లుప్తంగా

ముగిసిన నగర సంకీర్తన



వాకతిప్పలో అగ్నిగుండం తొక్కుతున్న భక్తులు

కొత్తపల్లి: మండలంలోని వాకతిప్ప పద్మశాలి రామాలయం వద్ద గత నెల రోజులుగా నిర్వహిస్తున్న నగర సంకీర్తన శనివారంతో ముగిసింది. అదివారం రాత్రి రామాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి అగ్నిగుండం తొక్కారు. శులాల సంబరం నిర్వహించారు. కార్తిక మాసం ప్రారంభం నాటి నుంచి వాకతిప్ప, కుతుకుడుమిల్లి, కొత్తపల్లి, వాకతిప్ప గ్రామాల్లో ప్రతిరోజూ ఉదయం నగర సంకీర్తన నిర్వహించారు. సంకీర్తన ముగింపు సందర్భంగా శివలింగం ఆకారంలో ప్రతిమలు తయారు చేసి గ్రామాల్లో ఊరేగించారు.

భారీ అన్న సమారాధన

కార్తిక మాసం ముగింపును పురస్కరించుకుని పద్మశాలి రామాలయం భజన సమాజం ఆధ్వర్యంలో ఆదివారం భారీ అన్నసమారాధన నిర్వహించారు. వాకతిప్ప గ్రామం నుంచే కాకుండా కొత్తపల్లి, కుతుకుడుమిల్లి, అమీనాబాదు తదితర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

క్రీడాకారులకు సత్కారం



క్రీడాకారులను అభినందిస్తున్న వాకర్లు

సామర్లకోట: రాష్ట్రస్థాయిలో పలు క్రీడాపోటీలకు ఎంపికైన క్రీడాకాలను ప్రభుత్వ జూనియర్ కళాశాల వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం సత్కరించారు. ఈ కళాశాల ఆవరణలో నిత్యం సాధన చేసే క్రీడాకారుల్లో యశ్వంత్ తేజ క్రికెట్ జట్టుకు, వర్షిత కబడ్డీకి, అరుణ బాస్కెట్ బాల్ జట్లకు ఎంపికయ్యారు. వారు రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరచాలని వాకర్లు ఆకాంక్షించారు.



బీచ్ రోడ్డుపై ఎగసిపడుతున్న అలలు



బీచ్ రోడ్డులో చెల్లాచెదురుగా పడిన రక్షణ గోడ రాళ్లు



ప్రమాదకర ప్రదేశాల్లో పర్యాటకుల సందడి

తీరంలో అలజడి

- తుపాను ప్రభావంతో అల్లకల్లోలంగా మారిన సముద్రం
- ఎగసిపడుతున్న అలలు
- కోతకు గురవుతున్న మత్స్యకార గృహాలు

కొత్తపల్లి: ఫెంగల్ తుపాను ప్రభావంతో కడలి అల్లకల్లోలంగా మారింది. మండలంలోని తీరంలో మత్స్యకారుల గృహాలపై గత రెండు రోజులుగా అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతున్నాయి. కెరటాల ఉధృతికి మత్స్యకారుల గృహాలు కళ్లేదుటే కడలిలో కలిసిపోతున్నాయి. ఉప్పాడ, కోనపాపపేట తీరప్రాంతాల్లో ఉన్న ఇళ్ల కోతకు గురవుతున్నాయి. కెరటాల తాకిడికి ఉప్పాడ-కాకినాడ బీచ్ రోడ్డు కోతకు గురైంది. బీచ్‌రోడ్డులో రక్షణ గోడగా వేసిన బండరాళ్లు సైతం కెరటాలు ఉధృతికి రోడ్డుమీదకు పడుతున్నాయి.

స్తంభించిన జనజీవనం

తుపాను ప్రభావంతో మండలంలో జన జీవనం స్తంభించింది. పల్లపు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. రోడ్లపై వర్షపు నీరు పొంగి పొర్లుతోంది. వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులు చేతికందిన పంటను రక్షించుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. వరికుప్పలు, ధాన్యం రాశులపై బరకాలు కప్పుతున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మండలంలోని పర్యటించి కళ్లాలలో ధాన్యపు రాశులను పరిశీలించారు. రైతులకు పలు సూచనలు ఇచ్చారు. తుపాను ప్రభావం తగ్గే వరకూ మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. సందర్శకులు కూడా సముద్ర తీరానికి వెళ్లవద్దని హెచ్చరించారు.



రక్షణ గోడను దాటి ఎగసిపడుతున్న అలలు



రోడ్డుపైకి వచ్చిన సముద్రపు నీరు



ధ్వంసమైన బీచ్ రోడ్డు



తుపానుతో అల్లకల్లోలంగా మారిన తీరం

నేటి నుంచి మాధవపట్నం గేటు మూసివేత

సామర్లకోట: మండల పరిధిలోని మాధవపట్నం నుంచి సర్పవరం వెళ్లే రైల్వే గేటు సోమవారం నుంచి 11వ తేదీ వరకు మూసివేయనున్నట్టు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఎం.రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రైల్వే గేటులో ట్రాక్ మరమ్మతులను దృష్టిలో ఉంచుకుని గేటు మూసివేస్తున్నట్టు తెలిపారు. ఈ మేరకు వాహన చోదకులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని ఆయన సూచించారు. ఈ సమాచారాన్ని రెవెన్యూ, పోలీసు, అధికారులతో పాటు ఆయా పంచాయతీ కార్యదర్శులకు పంపినట్టు తెలిపారు.

క్రీస్తు జననం శుభ పరిణామం



కేక్ కట్ చేస్తున్న విద్యార్థులు

పెద్దాపురం: ప్రపంచానికి క్రీస్తు జననం ఓ శుభ పరిణామం అని ఉజ్జీవ ప్రసంగీకుడు కాసా అభిషేక్, క్రీస్తు శాంతి ప్రార్థన మందిరం వ్యవస్థాపకులు నంగిన సత్యానందం అన్నారు. క్రిస్మస్ ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఆదివారం తిరుపతి క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరలలో తొలి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. మందిరం నిర్వాహకుడు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో క్రిస్మస్ కేక్ కట్‌చేసి క్రైస్తవ గీతాలు ఆలపించారు.

వనభోజనాల సందడి

కొత్తపల్లి: కార్తికమాసంలో చివరి ఆదివారం కావడంతో పిఠాపురం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వనసమారాధనలు ఉత్సాహంగా జరిగాయి. మండలంలోని ఉప్పాడ సాగర తీరం పర్యాటకులతో కిటకిటలాడింది. తుపానును సైతం లెక్క చేయకుండా పర్యాటకులు తీరానికి చేరుకున్నారు. ఇసుకతిన్నెల్లో పర్యాటకులు వనభోజనాలు చేసి కడలి కెరటాల్లో కేరింతలు కొట్టారు. చిన్నాపెద్దా తేడా లేకుండా సముద్ర స్నానాలు చేశారు. మహిళలు మ్యూజిక్ చైర్, కబడ్డీ, రోప్ ఆటలతో ఉల్లాసంగా గడిపారు. కొత్తపల్లి మండల గ్రామాలతో పాటు పిఠాపురం, సామర్లకోట, కిర్లంపూడి, కాకినాడ తదితర ప్రాంతాల నుంచి పర్యాటకులు రావడంతో తీరం సందడిగా మారింది.



బీచ్‌లో సేదతీరుతున్న పర్యాటకులు

కాగా పలు గ్రామాల్లోనూ వనసమారాధనల సందడి కనిపించింది. నిత్యం విద్యార్థులతో గడిపే ఉపాధ్యాయులు, పనులతో బిజీబిజీగా ఉండే చేనేత కార్మికులు, వివిధ కులవృత్తుల వారు ఆదివారం వనసమారాధనలు నిర్వహించారు.

రైల్వే టైమ్ టేబుల్

సామర్లకోట మీదుగా విజయవాడ వైపు వెళ్లు రైళ్లు

రైలు నెంబరు	ఎక్కడ నుంచి ఎక్కడకు	సర్వీసు	రాక	పోక
20805	విశాఖపట్నం - న్యూఢిల్లీ	ప్రతిరోజు	00-08	00-10
12703	హౌరా - సికింద్రాబాద్	ప్రతి రోజు	00-44	00-45
11020	భువనేశ్వర్-బెంగళూరు	ప్రతిరోజు	00-54	00-55
17220	విశాఖపట్నం-మచిలీపట్నం	ప్రతిరోజు	01-04	01-05
12552	కామాఖ్య - బెంగళూరు	శుక్ర	01-08	01-10
22883	పూరి - బెంగళూరు	శని	01-23	01-25
22707	విశాఖపట్నం-తిరుపతి	మంగళ, శుక్ర, ఆది	01-23	01-25
18519	విశాఖ-లోకమాన్యతిలక్	ప్రతి రోజు	01-43	01-45
22859	పూరి - చెన్నై సెంట్రల్	సోమ	03-13	03-15
22825	షాలిమార్-చెన్నై సెంట్రల్	బుధ	03-44	03-35
17258	కాకినాడ-విజయవాడ	ప్రతి రోజు	04-33	04-35
12755	కాకినాడ-భావనగర్	గురు	05-53	05-55
17481	బిలాస్‌పూర్-తిరుపతి	బుధ,ఆది	05-49	05-50
17479	పూరి - తిరుపతి	బుధ, ఆది	05-49	05-50
22851	సంత్రాగచ్చి-మంగుళూరు	శుక్ర	06-13	06-15
18045	షాలిమార్-హైదరాబాద్	ప్రతి రోజు	06-33	06-35
17206	కాకినాడ-సాయినగర్‌షిర్డి	సోమ, బుధ, శని	06-24	06-25
22701	విశాఖపట్నం-విజయవాడ	గురు, ఆది	07-48	07-50
12773	షాలిమార్-సికింద్రాబాద్	గురు	08-03	08-05
12805	విశాఖ-లింగంపల్లి	ప్రతి రోజు	08-44	08-45
17221	కాకినాడ-లోకమాన్యతిలక్	బుధ, శని	09-23	09-25
17240	విశాఖ-గుంటూరు	ప్రతీ రోజు	09-59	10-00
22807	సంత్రగాచి-చెన్నై	బుధ, శని	09-43	09-45
22841	సంత్రాగచ్చి-తాంబరం	మంగళ	09-44	09-45
18567	విశాఖ-కొల్లాం	గురు	09-44	09-45
12803	విశాఖ-నిజాముద్దీన్	సోమ,శుక్ర	10-18	10-20
18503	విశాఖ-సాయినగర్	గురు	10-38	10=40
12835	హటియా-బెంగుళూరు	మంగళ,బుధ	11-03	11-05
12376	జసిదీహ్-తాంబరం	గురు	11-04	11-05
18637	హటియా-బెంగళూరు	ఆది	11-04	11-05
22837	హటియ-ఎర్నాకులం	మంగళ	11-04	11-05
18111	టాటానగర్-బెంగళూరు	శుక్ర	11-04	11-05
13351	ధన్‌బాద్-అలప్పుజ	ప్రతి రోజు	11-29	11-30
12863	హౌరా-బెంగుళూరు	ప్రతి రోజు	14-44	14-45
17644	కాకినాడ-పుదుచ్చేరి	ప్రతి రోజు	14-53	14-55
18047	షాలిమార్-వాస్కోడాగామా	మంగళ,బుధ,శుక్ర,ఆది	14-59	15-00
12717	విశాఖ-విజయవాడ	ప్రతి రోజు	15-14	15-15
17250	కాకినాడ-తిరుపతి	ప్రతి రోజు	15-28	15-30
18463	భువనేశ్వర్-బెంగుళూరు	ప్రతి రోజు	15-43	15-45
17488	విశాఖపట్నం-కడప	ప్రతి రోజు	16-39	16-40
12845	భువనేశ్వర్-బెంగళూరు	ఆది	16-29	16-30
12660	షాలిమార్-నాగర్‌కోయిల్	గురు	16-28	16-30
12839	హౌరా-చెన్నై సెంట్రల్	ప్రతి రోజు	16-29	16-30
17210	కాకినాడ-బెంగుళూరు	ప్రతి రోజు	17-38	17-40
15906	డిబ్రూఘర్-కన్యాకుమారి	సోమ	17-54	17-55
17015	భువనేశ్వర్-సికింద్రాబాద్	ప్రతి రోజు	19-03	19-05
12737	కాకినాడ-లింగంపల్లి	ప్రతిరోజు	19-33	19-35
12727	విశాఖ-హైదరాబాద్	ప్రతి రోజు	19-53	19-55
20803	విశాఖ- గాంధీధాం	గురు	20-23	20-25
20819	పూరి- ఓఖా	ఆది	20-23	20-25

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

కాకినాడ రూరల్: మండలం పరిధిలోని ఏడీబీ రోడ్డులో వాకలపూడి ఓఎన్‌జీసీ వద్ద గత నెల 26న రోడ్డు ప్రమాదంలో గాయపడిన యు.కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామ పంచాయతీకి చెందిన వెంగలి గోవిందు(46) మృతి చెందినట్టు సర్పవరం పోలీసులు తెలిపారు. సీఐ పెద్దిరాజు తెలిపిన వివరాల మేరకు మోటారు సైకిల్‌పై వెళుతున్న గోవిందును లారీ ఢీకొనడంతో తలకు తీవ్ర గాయమైందని, కాకినాడ ప్రభుత్వాస్పత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్టు ఆయన తెలిపారు.

కొత్తపల్లి మండల గ్రామ సచివాలయ పంచాయతీ కార్యదర్శులు

కొత్తపల్లి

గ్రామ సచివాలయం	ఫోన్ నెంబర్
ఉప్పాడ- 1	9951422177
ఉప్పాడ-2	6304179606
ఉప్పాడ-3	6976476445
ఉప్పాడ-4	9494464562
కొత్తపల్లి	9949470886
కొమరగిరి-1,2	9492143912
రమణక్కపేట	8185994997
శ్రీరాంపురం	8185994997
కొండెవరం-1	9492834413
కొండెవరం-2	8886384494

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమారా రామభీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అమావాస్యను పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక మాసం ముగింపుతో భక్తులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో గోపూజ, స్వామి వారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అమ్మవారికి కుంకుమార్చనలతో పాటు ఉప ఆలయాలలోను అర్చకులు పూజలు చేశారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, అల్లకి రాజ్‌గోపాల్ తదితరులు పూజలు చేశారు. ఘనపాఠి శ్రీపాద రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో లక్షపత్రి పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించారు. ధ్వజస్తంభం వద్ద ఈఓ నీలకంఠం, ఉత్సవ కమిటీ చైర్మన్ కంటే బాబు దంపతుల ఆధ్వర్యంలో ఆకాశ దీపానికి పూజలు చేసి ధ్వజస్తంభం శిఖర భాగంలో ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారిని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. సోమవారం స్వామివారికి జటాజుటం అలంకరణతో ఉత్సవాలు ముగుస్తాయని ఈఓ తెలిపారు. కాగా కార్తిక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ దీపారాధన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ఈఓతో పాటు, కార్తిక మాసోత్సవాల కమిటీ చైర్మన్ కంటే బాబు ప్రారంభించిన ఈ కార్యక్రమంలో సుమారు 10వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు.



సామర్లకోట పంచారామ క్షేత్రంలోని స్వామి వారు

సత్తెమ్మ తల్లి ఆలయంలో..



అన్నప్రసాదం స్వీకరిస్తున్న భక్తులు

సామర్లకోట: స్థానిక పాత తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా చంద్రశేఖరస్వామి ఆలయ రోడ్డులోని సత్తెమ్మ తల్లి ఆలయం వద్ద దసరా నుంచి నిర్వహించిన ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అయ్యరక సంఘ అధ్యక్షుడు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్ జట్ల మోహన్, ఆలయ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలకు విశేష స్పందన

బోట్‌క్లబ్: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని స్థానిక రామారావుపేట, సూర్యారావుపేటలో నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పోటీలకు విశేష స్పందన లభించినట్టు పరిషత్ జిల్లా అధ్యక్షులు ఆర్.రవిశంకర్ పట్నాయక్ తెలిపారు. భగవద్గీతలోని 11వ అధ్యాయం విశ్వరూప సందర్శనయోగంపై ఈ పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన 130 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. భగవద్గీత ద్వారా వ్యక్తిత్వ వికాసం పెంచుకోవచ్చునన్నారు. ప్రఖండ పోటీల్లో విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ నెల 8న జగన్నాథపురంలో సైతం ప్రఖండ పోటీలు, 15న స్థానిక రామకృష్ణా పబ్లిక్‌స్కూల్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు త్వరలో తేదీ నిర్ణయిస్తారని, అక్కడి విజేతలకు 2025 జనవరి 5న విజయవాడలో నిర్వహించే హైందవ శంఖారావం సభలో బహుమతి ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ సభకు హిందువు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. కార్యక్రమంలో పరిషత్ సభ్యులు ఉదయ భానోజీ రావు, శ్రీకృష్ణవాణి, అన్నపూర్ణయ్యశర్మ పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి



పెద్దాపురంలో ఎయిడ్స్ ప్రతిజ్ఞ చేయిస్తున్న శ్రీనివాస్

- ఎస్ఐ మౌనిక

పెద్దాపురం: ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్ఐ మౌనిక, ఏరియా ఆసుపత్రి ఐసీటీసీ కౌన్సిలర్ బి.శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వైజ్ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద ఎస్ఐ మౌనిక ర్యాలీని ప్రారంభించారు. స్థానిక మున్సిపల్ సెంటర్‌లో మానవహారం నిర్వహించగా ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాస్ ఎయిడ్స్‌పై నియంత్రణకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మౌనిక, డాక్టర్ విజయ్‌శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై కనీస అవగాహన ఉన్నప్పటికీ ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పౌష్టికాహారం, న్యాయ సలహాలపై పూర్తి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం నాయకులు నూతాటి అప్పలకొండ, కుంచే నానిబాబు, బీఎస్ మూర్తి, వైజ్ సంస్థ అధ్యక్షురాలు బి.మల్లేశ్వరి, పీడీ ఆర్.జయ, పీఎం ఎస్.శైలజ, ఆశ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి ప్లాంట్లు

- మున్సిపల్ ఆర్వో ప్లాంటుపై అధికారుల నిర్లక్ష్యం
- ఏడు వార్డుల ప్రజలకు తాగునీటికి ఇక్కట్లు

సామర్లకోట: మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వల్ల స్వచ్ఛమైన తాగునీరు ప్రజలకు అందడం లేదు. సుమారు 15 ఏళ్ల క్రితం దివంగత ఎమ్మెల్యే బొడ్డు భాస్కర రామారావు సహకారంతో దాత మెర్ల సుబ్బయ్యమ్మ పేరుతో నీలమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. మున్సిపాలిటీ ఆధీనంలోకి వెళ్లినప్పటి నుంచీ అదే పరిస్థితి. ఏడేళ్ల ఈ నిర్లక్ష్యం వల్ల మూత పడడంతో 12, 13, 14, 15, 18, 20, 21 వార్డుల ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆ ప్లాంటు నుంచి ప్రజలకు 20 లీటర్ల తాగునీటిని రూ.రెండుకే అందించే వారు. ప్రస్తుతం ప్లాంటు ఆవరణలో రాత్రి వేళల్లో అసాంఘిక కార్యక్రమాలు సాగుతున్నాయన్న వార్తలు వినిపిస్తున్నారు. గణపతి నగరంలోని ఆర్వో ప్లాంటుతో పాటు కోట్లమ్మ చెరువు వద్ద ఉన్న వాటర్ ట్యాంకుల వద్ద ఉన్న ఆర్వో ప్లాంటును మున్సిపాలిటీ నిర్వహణలో కొనసాగుతోంది.

గణపతినగరం వద్ద ఆర్వో ప్లాంటు తరుచూ మూసి ఉండడంతో ఆ నీటిని వినియోగించుకునే 28 నుంచి 31 వరకు ఉన్న వార్డు ప్రజలు ప్రైవేటు ప్లాంట్ల నుంచి రూ.10కు నీటిని కొనుగోలు చేయాల్సివస్తోంది.

ప్రైవేటు ఆర్వో ప్లాంట్ల హవా

మున్సిపాలిటీ పరిధిలో రెండు ఆర్వో ప్లాంట్లు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తుండగా ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో 8 ప్లాంట్లు పనిచేస్తున్నాయి. మున్సిపాలిటీ ట్రేడ్ లైసెన్సులు పొందిన ఈ ప్లాంట్ల వద్ద ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. కాగా ప్రైవేటు ఆర్వో ప్లాంట్లను అధికారులు తనిఖీలు చేయాలని, ఇష్టమొచ్చినట్టు ధర వసూలు చేస్తున్నారని జిల్లా మానవహక్కుల సంఘ నాయకులు, కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. ఈ ఫిర్యాదులపై పలు ప్రైవేటు ప్లాంట్లకు నోటీసులు జారీ చేసినట్టు కమిషనర్ శ్రీవిద్య తెలిపారు.



నీలమ్మ చెరువు గట్టుపై మూత పడిన ఆర్వో ప్లాంటు

త్వరగా వినియోగంలోకి తీసుకురావాలి



నీలమ్మ చెరువు గట్టుపై దాత ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటును త్వరగా వినియోగంలోకి తీసుకురావాలి. ప్రైవేటు ఆర్వో ప్లాంటు నిర్వాహకులతో మున్సిపల్ అధికారులు కుమ్మక్కవడం వల్లే ఆ ప్లాంటు మూతపడింది. దాత ఆశయాల మేరకు ఆ ప్లాంటును ప్రజావసరాలకు వినియోగించాలి.

– నేతల హరిబాబు, కౌన్సిలర్, సామర్లకోట

మరమ్మతులు చేస్తాం



మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్వో ప్లాంట్లు వినియోగంలో ఉండేలా చర్యలు తీసుకుంటాం. నీలమ్మ చెరువు, గణపతినగరంలో వాటర్ ట్యాంకులను మరమ్మతులు చేసి ఆర్వో ప్లాంటును వినియోగంలోనికి తీసుకు వస్తాం.

– రమేష్, మున్సిపల్ ఏఈ, సామర్లకోట